# బుద్ధవరపు జగన్నాథరావు (రమేష్) స్మారక కథా పురస్కారం



ఎప్పుడూ నవ్వుతూ, తుళ్ళుతూ ఉండే రమేష్ పుస్తక ప్రియుడు. పుస్తకాలు చదువుతూ ఆనందం పొందేవాడు. వాటిలోని జోక్స్‌ని చెప్పుండడం అతనికి సరదా. సినిమాలంటే - ముఖ్యంగా రాజేంద్రప్రసాద్, చంద్రమోహన్ నటించినవన్నా, జంధ్యాల, బాపుగారలవన్నా తగని యిష్టం. ఇంతటి సరదా మనిషీ ప్రశాంతంగా నిద్రలో ఇహలోకాన్ని వదిలిపెట్టాడు (18-10-2000). ఆ రాత్రి అతనొక్కడే ఇంట్లో. ఇది అతని కుటుంబానికి అశనిపాతం.

రమేష్‌కి ముగ్గురు సోదరీమణులు. తమ్ముడు అమెరికాలో ఉంటున్నాడు. భార్య శ్రీమతి ఉష. ఇద్దరు అమ్మాయిలూ (నర్మత, నందిత) అమెరికాలో ఉన్నారు.

చివరి క్షణాల్లో భార్య కూడా దగ్గిర లేకపోవడం విధి లీల కాక మరేమిటి?

15-6-1947లో జననం. అతన్ని పెంచింది బాబాయి శ్రీ బుద్ధవరపు రంగారావు, పిన్ని సీతాదేవి గారలు. హైద్రాబాద్‌లోని న్యూ సైన్స్ కాలేజీలో డిగ్రీ చదువు. విక్స్ సేల్స్‌మెన్‌గా గణుతికెక్కాడు. ఆ మీదట E-Merck (I) Ltd వారి రీజినల్ మేనేజర్‌గా విశాఖపట్నంలో పనిచేశాడు. చనిపోయే నాటికి స్వంతంగా బ్యాటరీలు బిజినెస్ చేస్తుండేవాడు.

పుత్ర శోకం తలిదండ్రుల పాలిట శాపం. కొంతగానైనా రమేష్‌కి యిష్టమైన పని చేసి తృప్తి చెందుదామనుకుని శ్రీ బి. రామమూర్తి, శ్రీమతి బి. జానకీదేవి దంపతులు ప్రతి యేటా రమేష్ స్మృత్యర్థం 'రచన'లో ప్రచురింపబడిన ఒక కథకు (హాస్య కథ అయితే మేలు) రు. 1000/- పురస్కారం అందజేయాలని నిర్ణయించి, ఆచరణలో పెట్టారు.

అక్టోబరు 2004 - సెప్టెంబరు 2005 మధ్యకాలంలో వచ్చిన కథల్లోంచి ***"విశాలాక్షీ - విగ్రహ ప్రతిష్ఠా"*** (రచయిత్రి : ***మద్దాళి నిర్మల***) కథ ఈ యేడాది *"బుద్ధవరపు జగన్నాథ రావు (రమేష్) స్మారక పురస్కారం"* అందుకున్నదని ప్రకటించడానికి సంతసిస్తున్నాము. కథా రచయితకు అభినందనలు!

- సంపాదకుడు

**పురస్కార ప్రదాతలు : శ్రీ బి. రామమూర్తి; శ్రీమతి బి. జానకీ దేవి**

# రచన శాశ్వత నిధి

**ఈ** ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్యవసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళికను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురించడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'

'రచన' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు

# 'సిలికానాంధ్ర - రచన' మాసపత్రికల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కథల పోటీ ఫలితాలు

## మొత్తం బహుమతులు :: ~~రు. 25,000/-~~ రు. 30,000/-

కథల పోటీకి సమయం తక్కువే యిచ్చినా కథకులు సమధికోత్సాహంతో పాల్గొని విజయవంతం చేసినందుకు ముందుగా కృతజ్ఞతాభివందనాలు. నలుగురు న్యాయనిర్ణేతలు పోటీకి అందిన కథలన్నింటినీ చదివి తుది నిర్ణయం చేయడం జరిగింది.

**ప్రథమ బహుమతి రూ. 10,000/-**

తెరువు :: ఆదూరి వెంకట సీతారామమూర్తి (విశాఖపట్టణం)

**ద్వితీయ బహుమతి రూ. 5000/-**

ఆమె :: ఎం.వి.వి.సత్యనారాయణ (హైదరాబాద్)

**తృతీయ బహుమతి రూ. 3,000/-**

ఆసరా :: వారణాసి నాగలక్ష్మి (హైదరాబాద్)

**ఏడు ప్రత్యేక బహుమతులు (ఒక్కొక్కటి రూ. 1000/-)**

వీడ్కోలు :: ఇలపావులూరి మురళీమోహనరావు (హైదరాబాద్)
పుడమి - పొడిమి :: 'శ్రీవిరించి' (చెన్నై)
ఒక దీపం వెలిగించు :: ఎమ్మెస్వీ గంగరాజు (బెర్హంపూర్)
పాఠం :: మూలా రవికుమార్ (హైదరాబాద్)
ఈ పాపం ఎవరిది? :: 'నిశాపతి' (హైదరాబాద్)
మనసులో తడి :: కోడూరి దుర్గానాగరాజు (హైదరాబాద్)
రాయంచ :: సురేంద్ర కె. దారా (అమెరికా)

**పది ప్రోత్సాహక బహుమతులు (ఒక్కొక్కటి రూ. 500/-)**

అంతరం :: 'మంజరి' (విజయనగరం)
అడవి పూలు :: బోయ జంగయ్య (నల్గొండ)
గురుభ్యోం నమః :: 'వసుంధర' (హైదరాబాద్)
వీడా నా కొడుకటంచు :: 'బాబి' (హైదరాబాద్)
పరిచ్యుతుడు :: కె.వి. రమణరావు (హైదరాబాద్)
ఛాయామోహం :: ఎస్.ఎం. నండూరి (హైదరాబాద్)
అందమైన పువ్వు :: మృత్యుంజయుడు తాటిపాముల (అమెరికా)
దృశ్యకావ్యం :: టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి (మదనపల్లి)
నేనూ - కర్ణుడూ :: 'సుధారమ' (డొంబివిలి)
అగాధం :: శారద (సౌత్ ఆస్ట్రేలియా)

**బహుమతి ప్రదాతలు**

**శ్రీ గుండావెల్లి శాయి, శ్రీమతి గుండావెల్లి వీణ**

*(సిలికాన్ వేలీలోని ప్రముఖ యువ పారిశ్రామికవేత్తలు)*

బహుమతి పొందిన కథలు 'సిలికానాంధ్ర' వారి వార్షిక సంచిక 'సుజనరంజని' / వెబ్ మాసపత్రిక 'సుజనరంజని' (www.siliconandhra.org)లలోనూ; 'రచన'లోనూ ప్రచురింపబడతాయి.

'రచన'లో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథల జాబితా వచ్చే సంచికలో ప్రచురింపగలమనుకుంటున్నాము.

***విజేతలకు బహుమతి మొత్తం త్వరలో అందజేయబడుతుంది.***

విజేతలందరినీ 'సిలికానాంధ్ర' మరియూ 'రచన' మాసపత్రికలు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాయి.

సంపుటి : 5
సంచిక : 7
అక్టోబర్: 2005

# రచన
ఇంటింటి పత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **హంసలు** చిత్రకారుడు : అలనాటి నటుడు **'విశ్వం'**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం :: జ్ఞాతం - వివినమూర్తి ... 12
సర్వం జగన్నాథం- ఆదూరి వెంకట సీతారామమూర్తి ... 22
ఆ కిటికీలోని పూలకుండీ - గంటి భానుమతి ... 27
తోడు - నీడ - ఉషారాణి భాటియా ... 31
అ అంటే అమ్మ - అనూరాధ ... 41
ఒక్కసారి కిటికీలు తెరవరూ - ఎ.వి. రెడ్డిశాస్త్రి ... 48
అనువాదకథ :: దేవుడితో ఒక వారం ... 54
ఆంగ్లం : జార్జి సమ్నర్ అల్బీ
స్వేచ్ఛానుసరణ : సిహెచ్. శ్రీనివాసమూర్తి
కథాప్రహేళిక :: లాలస - బలభద్రపాత్రుని రమణి ... 58
ఇండియన్ వేల్యూస్ - ఎస్. నారాయణస్వామి ... 62
తమసోమా జ్యోతిర్గమయ - శిరంశెట్టి కాంతారావు ... 76
బలి - ఎమ్మెస్కె ... 86
తల్లి ఒడి - తాజీ ప్రసాద్ ... 94

## ప్రత్యేక రచన

లెక్కకు అందని కాలమానం
- వేమూరి వేంకటేశ్వరరావు ... 51

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11
సాహితీవైద్యం - వసుంధర ... 34
అమృతవర్షిణి - కె.వి. రమణ ... 92

## సీరియల్ రచనలు

ముత్యాల పందిరి - డా॥ పోరంకి దక్షిణామూర్తి... 70
అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలోని కొందరు కథకులు:

**అవసరాల రామకృష్ణారావు; అనామకుడు; బి.వి. రమణరావు; శ్వేతాంబరి; భాగవతుల రామారావు; సురేంద్ర కె. దారా; ఎమ్మెస్వీ గంగరాజు; సుధారమ**

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

శాండిల్య మార్కెటింగ్
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

ఇటీవల మంచి కథలు రావడం లేదు!

ఈ అభిప్రాయం అన్ని కాలాల్లోనూ వినవస్తూనే ఉంది.

పేరున్న రచయితలు కూడా మంచి కథలు రాయడం లేదు!

ఇది కూడా ఎప్పుడూ వింటూ వస్తున్నదే.

'చేపా చేపా ఎందుకు ఎండలేదూ?' అన్నట్లుగా రచయితల్ని 'ఎందుకు రాయడం లేదు స్వామీ?' అనడిగితే–

మంచి వస్తువు దొరకడం లేదు
మంచి ప్లాటు దొరకడం లేదు
మంచి పత్రిక కనబడడం లేదు
మంచి మూడ్ కుదరడం లేదు

– ఇలా రకరకాల సమాధానాలు వినవస్తుంటాయి. కానీ అసలు కారణం బయటపెట్టడానికి ఇచ్ఛగించరు ఎవరూ.

ఎల్లకాలాల్లోనూ 'వస్తువు' వుంటుంది. 'ప్లాట్లు' ఉంటూనే ఉంటాయి. 'పత్రిక'లూ ఉన్నాయి – ఉంటున్నాయి – ఉంటాయి. 'మూడ్' అన్నది కేవలం వ్యక్తిగతం. మరే కారణమూ తోచనప్పుడు చక్కగా తప్పుకుంటానికి రాచమార్గం.

దినపత్రికలలో వచ్చిన చిన్న వార్తల ప్రేరణతో రాయబడిన రెండు కథలు ఈ సంచికలో చోటు చేసుకున్నాయి. 'కాదేదీ కథ కనర్హం' అని ఏనాడో మహాకవి అన్న మాటలు అక్షర సత్యాలు కదా!

కథల పోటీలు పెట్టినప్పుడు కలాలు ముడిచిన రచయితలకు 'మూడ్' వస్తుంది. ఎందుకు? విషయం మరొకటయినా ఇందుకు సమాధానం వివినమూర్తిగారి 'వ్యాపార బంధాలు' నవల చదివితే స్ఫురిస్తుంది. పోటీలకి వందల సంఖ్యలో కథలు వస్తుంటాయి. అంటే అన్ని కథా 'వస్తువు'లు లభ్యమన్నమాట! ప్రతి పోటీలోనూ అధమ పక్షం అరవై దాకా మంచి కథలు లభిస్తాయి. కాబట్టి మంచి కథలు రాకపోవడానికి పైన చెప్పుకున్న సాకులు కారణం కానే కావు. జీవితాలని ఆర్థిక సంబంధాలు ఎంతగా ప్రభావితం చేస్తున్నాయో అందరికీ తెలిసిన విషయమే! ఇందుకు రచనలు మినహాయింపు కావేమోననిపిస్తుంది.

ఇందుకు భిన్నంగా కేవలం మంచి రచనలు చేయాలనే తపన, తాపత్రయం ఉన్న రచయితలూ అనేక మంది ఉన్నారు. 'క్రియేటివ్ రైటింగ్ ఈజ్ నాట్ ఎ సోర్స్ ఆఫ్ ఇనకమ్' అన్నది వీరి నిశ్చితాభిప్రాయం. ఇలాంటి రచయితల రచనా సహకారమే 'రచన'కు వెన్నెముక అయింది. అది మా అదృష్టం. అంతే!

శాయి

**155**


బాల
(1945-1959)
విహంగ వీక్షణ సంపుటి
Abroad:
US $70
(Including packing and forwarding charges by Air Mail)
1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)
Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust"
payable at "Hyderabad" and sent to :
1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500
వాహిని బుక్ ట్రస్ట్

వాహిని బుక్ ట్రస్ట్
1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్-500044

"BALA" Children's Illustrated Monthly







# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)**   **న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**

| | | |
|---|---|---|
| బాపు | మాస్టర్ కుందు | చెరువు ఆంజనేయ శాస్త్రి |
| ముళ్ళపూడి వెంకటరమణ | పింగళి పరశురామయ్య | పిళ్ళా సుబ్బారావు |
| ప్రభాకర్ | తెన్నేటి సూరి | తాపీ ధర్మారావు |
| అడపా రామకృష్ణారావు | సాలూరు రాజేశ్వరరావు | గోవిందరాజు రామకృష్ణారావు |
| జనమంచి రామకృష్ణ | ఉత్పల సత్యనారాయణాచార్య | వింజమూరి లక్ష్మీ |
| చింతా దీక్షితులు | మల్లంపల్లి సోమశేఖర శర్మ | గోపరాజు సమరం |
| పేకేటి శివరాం | కొందేపూడి వ్యాఘ్రేశ్వరరావు (స్వామి చిత్రానంద) | పురాణపండ రాధాకృష్ణ |
| శ్రీవాత్సవ | బొడ్డుపల్లి పురుషోత్తము | ఎస్. సదాశివ |
| శ్రీరంగం నారాయణబాబు | నీలంరాజు మురళీధర్ | మసూనా |
| బుజ్జాయి | కె. సభా | వాకాటి పాండురంగరావ్ |
| మంచాళ జగన్నాథరావు | శిష్ట్లా ఉమామహేశ్వరరావ్ | ఎస్. మునిసుందరం |
| నిట్టల శ్రీరామమూర్తి | గిడుతూరి సూర్యం | గోటేటి శ్రీరామారావు |
| నార్ల వెంకటేశ్వరరావు | ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ | నాగభైరవ కోటేశ్వరరావు |
| పన్యాల | సూరిసెట్టి సాంబశివరావ్ బాక్షీ | వై.ఆర్. గాంధి |
| వెంకట పార్వతీశ కవులు | 'నానా' (నద్దాది పాపయ్య) | వెల్లటూరి పూర్ణానంద శర్మ |
| బి.వి.ఎస్. రామారావు | సెట్టి ఈశ్వరరావు | బాసాని సుదర్శన రెడ్డి |
| జి. రామకృష్ణారావు | పి. భానుమతీ రామకృష్ణ | శిష్ట్లా జగన్నాథం |
| వేటూరి ప్రభాకర శాస్త్రి | క్రొవ్విడి రామం | యద్దనపూడి సులోచనారాణి |
| కనుపర్తి వరలక్ష్మమ్మ | నందూరి రామమోహనరావు | నల్లా దత్తాత్రేయులు |
| బాలాంత్రపు వెంకటరావు | శ్రీశ్రీ | 'లతిక' |
| గిడుగు వేంకట సీతాపతి | ఆరుద్ర | మునిమాణిక్యం |
| వేలూరి సహజానంద | మహీధర నళినీమోహన్‌రావు | ఎం. శంకర్రావు (బాబి) |
| అవసరాల రామకృష్ణారావు | చామర్తి కనకయ్య | పిడ్డాడ రుక్మిణి |
| బాలాంత్రపు రజనీకాంతరావు | | బి.వి. సత్యమూర్తి |

**1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Abroad: US $70** *(including packing and forwarding charges by Air Mail)*

Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500













































మే 'సాహితీవైద్యం' ముందుమాటలో చాలా చక్కని సలహా ఇచ్చారు. పుస్తక పఠనం తగ్గిపోతున్న ఈ రోజుల్లో పుస్తకాలు చౌక ధరలకి అందించి, పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగించే ప్రతి సంస్థని సన్మానించాలి. ఈ పనికి 'రచన' పూనుకోవాలి. ఈ మధ్యనే గొల్లపూడి వారి రచనలన్ని సెట్టుగా సగం ధరకే ఇవ్వటం అభినందనీయం. 'నాగానందం' కథలో ఆఫీసుల్లో అకారణంగా క్రింది స్థాయి ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం కూడా ఒక రకమైన హింసే అన్నారు. కాని ఆఫీసుల్లో తమ పని ఏ కారణం వల్ల కాలేదో తెలుసుకోకుండా, కేవలం పని కాలే దన్న ఉక్రోషంతో కూడా హింస పెడ్తున్నారనుకోవడం కూడా పరిపాటి!

**– కె. రామారావు** *(హైదరాబాద్)*

'కథావాహిని-2005' ఒక చక్కటి ప్రయత్నం. 'రచన' మాసపత్రిక వంటి ఒక ప్రామాణికత గలిగిన పత్రికలో ఒక ఏడాది కాలంలో ప్రచురించబడిన కథల నుండి ఉత్తమంగా ఉన్న కథలను ఎన్నిక చేసి ఏటా ఒక సంకలనం ప్రచురించడం తప్పక సమాదరించవలసిన ప్రయత్నం. ఉత్తమ కథల నుండి మరింత ఉత్తమ కథలని ఏరి సంకలనం ప్రచురించిన మీకు నా అభినందనలు.

'రచన' మాసపత్రికను నేను ప్రారంభ సంచిక నుండే క్రమం తప్పక చదువుతున్నాను – మధ్యలో కొద్ది సంచికలు మిస్ అయ్యానేమో. 'రచన' నాకు ఎంతో అభిమాన పాత్రమైన పత్రిక. గత పదిహేను సంవత్సరాలుగా 'రచన' ఎన్నదగిన సాహిత్య సేవ చేసింది. అవిరళ కృషి చేసారనడంలో సందేహం లేదు. ఎందరో ఉత్తమ రచయితలను తెలుగు సాహిత్య రంగానికి పరిచయం కూడా చేశారు మీరు. ఎన్నో కథలు, కవితలు, పాటల రచన పోటీలు కూడా నిర్వహించారు. ముఖ్యంగా ఆంధ్రదేశంలోనే కాకుండా ప్రవాసాంధ్రులలో, విదేశాంధ్రులలో కూడా మీరు తెలుగు సాహిత్యం పట్ల అభిలాషను, అభిరుచిని పెంపొందించారు. మీ కృషి ప్రశంసనీయం.

ముఖ్యంగా సాహిత్య పత్రికలు అంతగా ఆదరణ పొందని కాలంలో, ఆంధ్రదేశంలో యువతరం తెలుగే రాకుండా తయారవుతున్న కాలంలో – మీరు ఆర్థికపరమైన ఒడిదుడుకుల మధ్య ఇంత చక్కని సాహిత్య పత్రికను దశాబ్ద కాలానికి పైగా నడిపారు. నిర్వహిస్తున్నారు. అది అక్షరాలా అసిధారా వ్రతమే. అందుకు మీకు నా అభినందనలు. అయితే 'రచన'లో మొదట్లో ఉన్న కొన్ని శీర్షికలు ఇప్పుడు లేవు. స్వామి చిత్రానంద వ్యాసాలు, చక్కగా పేజ్ మేకప్ చేసిన కవితలు, తరచూ వచ్చే సాహిత్య వ్యాసాలు కనపడడం లేదు.

ముఖ్యంగా 'రచన' సాహిత్య పత్రిక కనుక కవితలకు బాగా ప్రాధాన్యం ఇస్తే బాగుంటుంది. 'రచన'లో ప్రముఖులవే కాక పెద్దగా ప్రముఖులు కాని వారి కవితలు కూడా కనిపించడం లేదు.

***ఇంక కథల గురించి ఒక మాట.***

'రచన'లో స్త్రీవాద దళితవాద కథలు అధికంగా కనిపించవు. ఆధునిక సాహిత్యంలో, మరీ ముఖ్యంగా గత రెండు దశాబ్దాల సాహిత్య చరిత్రలో స్త్రీవాద సాహిత్యం, దళితవాద సాహిత్యం చేసిన కంట్రిబ్యూషన్ గొప్పది. మన సామాజిక గతిలో వాటి ప్రభావ శీలత గొప్పది. అందువల్ల ఆ వాదాలకు చెందిన కథలు, కవితలు 'రచన'లో అధికంగా కనిపిస్తే బావుంటుంది. ప్రస్తుతం అటువంటి రచనలు 'రచన' పత్రికలో అధికంగా రావడం లేదు.

కథల సంఖ్యాధిక్యత బాగానే ఉన్నది. వాసి కూడా బాగానే ఉంటోంది. అనగనగా ఒక మంచికథ – చాలా చక్కని శీర్షిక.

కథావస్తువులో పునరుక్తి అధికమైన నేటి కాలంలో కథావస్తువులో వైవిధ్యం, శిల్పంలో నవ్యత లేదా పొందిక, శైలిలో సౌందర్యం ఉన్న పాత రచనలు అధికంగా ప్రచురిస్తే – ఈ శీర్షిక బాగుంటుంది. "కథాపీఠం" – కూడా ఎంతో మంచి శీర్షిక. ఈ శీర్షికన వచ్చే కథల్లో సాహిత్య విలువలు, ప్రామాణికత ఉండేటట్లు చూస్తున్నారు మీరు. అభినందనలు.

'కథాప్రహేళిక' శీర్షికలో కూడా మంచి ప్రామాణికత ఉన్న కథలే వస్తున్నాయి. ఈ రెండు శీర్షికలూ బాగా నిర్వహిస్తున్నారు మీరు.

తెలంగాణ మాండలికంలో డా. పోరంకి దక్షిణామూర్తిగారు వ్రాసిన 'ముత్యాల పందిరి' సీరియలైజ్ చేయడం మంచి ప్రయత్నం. నిరాదరణకు, అగౌరవానికి గురైన తెలంగాణ మాండలికాన్ని గౌరవించే ప్రయత్నం మీరు చేశారు. అందుకే ప్రత్యేక కృతజ్ఞతలు. – ఒక తెలంగాణ రచయిత్రిగా



తెలుపుతున్నాను.

'అమృతవర్షిణి' బాగుంది. 'రచన' సమీక్షలు బాగుంటున్నవి. కార్టూన్ల క్వాలిటీ కొంచెం తగ్గినట్లుంది. పిల్లల కోసం ఏదైనా శీర్షిక ప్రవేశపెడితే బాగుంటుంది. అట్లాగే సినిమాల గురించి కూడ. గత ఒకటిన్నర దశాబ్ద కాలంలో తెలుగులో వచ్చిన అత్యుత్తమ కథల్లో కొన్ని 'రచన'లోనే ప్రచురితమైనవి.

నాకు జ్ఞాపకం ఉండి కాళీపట్నం రామారావుగారి 'సంకల్పం'. ద్విభాష్యం రాజేశ్వరరావుగారి "చెట్టంత మనిషి", కవనశర్మగారి "ఇల్లు", ఇంకొన్ని రచనలు, జలంధర కథలు, శ్రీకంతస్ఫూర్తి, వివిన మూర్తి వంటి మంచి రచయితలు, రచయిత్రుల కథలు నేను 'రచన'లోనే చదివాను.

'రచన'లో కథల ద్వారా నేను ఎన్నో ఉత్తమ విలువలు, భారతీయ సంస్కృతి, చింతన, ఆధ్యాత్మిక మూలాల గురించిన వివరాలు, ఎన్నో గ్రహించాను. నేర్చుకున్నాను. అందుకు నేను 'రచన' పత్రికకే కాకుండా 'రచన' రచయితలకు కూడా కృతజ్ఞురాలిని.

'రచన'లో చిత్రాలు కూడా చాలా బాగుంటాయి. ముఖ్యంగా బాలి, కరుణాకర్ గార్ల బొమ్మలు నాకు చిన్నతనం నుండీ ఇష్టం.

ఈ తరానికి రావిశాస్త్రిగారి రచనలని తిరిగి పరిచయం చేస్తే బాగుంటుంది. ఆయన వ్రాసిన రత్తాలు - రాంబాబు, రాజు-మహిషి, సొమ్మలు పోనాయండి వంటి రచనలు సీరియలైజ్ చేస్తే బాగుంటుంది. అట్లాగే కొడవటిగంటి కుటుంబరావుగారి సాహిత్యం కూడా - కథలు పునః ప్రచురిస్తే బాగుంటుంది.

పత్రికను పూర్తిగా పాత రచనలకే పరిమితం కానీయకుండా ఇటీవల కాలంలో వచ్చిన కథల్లో ఉత్తమంగా ఉన్నవాటిని పాఠకులకు పరిచయం చేస్తే బాగుంటుంది. ('రచన'లో ప్రచురితం కానివి). ప్రవాసాంధ్రులకూ ఉపయుక్తంగా ఉంటుంది. (అన్ని తెలుగు పత్రికలు వారికి లభ్యం కావు కనుక). దానివల్ల పత్రికకు ఆధునిక సాహిత్యాభిమానుల్లో కూడ ఆదరణ లభిస్తుంది. అట్లాగే కవితలు కూడా (పాతవైనా సరే) పరిచయం - విశ్లేషణాత్మకంగా చూస్తే బావుంటుంది. ఈ తరానికి వాటి స్వారస్యం అందించినట్లుగా ఉంటుంది.

తెలుగులో ఎందరో మంచి రచయితలు, కవులు కూడా ఉన్నారు. ('రచయిత్రులు, కవయిత్రులు కూడా) ప్రతి నెలా ఒక కవిని, ఒక రచయితని పత్రిక ద్వారా పరిచయం చేసి, వారి రచనని ప్రచురిస్తే బాగుంటుంది.

పండగలకి ప్రత్యేక సంచికలు పూర్వం అంత బావుండడం లేదు. ప్రత్యేక సంచికలకు రచయితలందరినీ కోరి వ్రాయించుకోవాలేమో - ప్రత్యేకంగా లేఖలు వ్రాసి. మొదట్లో 'రచన'లో కార్టూన్ కథలు వచ్చేయి. ఇప్పుడు రావడం లేదు. అవి కూడా కోరి వ్రాయిస్తే బాగుంటుంది. మహిళల సాహిత్యం గురించి - మహిళా రచయితల గురించి - కవుల గురించి - విమర్శకుల గురించి ప్రత్యేకంగా మహిళా సాహిత్య పేజీ ఏర్పాటు చేసి, ఆ శీర్షికన ప్రచురిస్తే బాగుండవచ్చు.

అదేవిధంగా తెలుగు విమర్శకులను కూడా పరిచయం చేస్తే బావుంటుంది. ఇంతకన్నా ఏం వ్రాయాలో నాకు తోచడం లేదు. ఈ సూచనలు చాలు అనుకుంటాను. ఇక ఉంటాను.

– *ముదిగొండ శివకౌముదీదేవి* (వరంగల్)






# ఇష్టం

> "అనంత విశ్వానికి భగవంతుడు సృష్టి స్థితి లయ కారకుడు. జాతి, కుల, మతాలకు వివాహవ్యవస్థ సృష్టి స్థితి లయ కారకం" - వసుంధర

**వివిన మూర్తి**

'తుమే బిన్ జావూఁ కహా?' అంటున్న కిషోర్ గొంతు నిద్రపోతున్న వసుధ దుప్పటి లోకి జొరబడింది. కదలబోయింది. చుట్టుకుని వున్న మోహనరావు నిద్దట్లోనే మరింత దగ్గరకు లాక్కుంటున్నాడు. మెల్లగా వదిలించుకుని లేచి కూర్చుంది. ఏభై ఆరేళ్ళ మోహన్రావు మొహం నిద్దట్లో ప్రశాంతంగా ఉంది.

ఒకప్పుడు కిషోర్ని తనకి అంటించింది ఈ మోహన్రావే! నవ్వు వాడి కోసమే పుట్టావే - అని చిన్నతనం నుంచి చిన్నా పెద్దా అంటుంటే - పెళ్ళాడి తీరాలనుకున్న పెద్ద మేనత్త కొడుకు తల్లి అడిగిన కట్నం మేనమామ యివ్వలేనంటే - మొండి చెయ్యి చూపించి వెళ్ళిపోయాడు. అప్పుడు విషాదాన్ని ప్రేమగా భావించి, ముఖేష్‌లోకి ముడుచుకుపోయి మొహం వేలాడేసుకుని తిరిగే తనను వెంటాడి.... నవ్వించి.... కవ్వించి.... కిషోర్ని తనకి అంటించి.... తమ యిద్దరి బ్రతుకులనీ ఒకటిగా అతికించింది ఈ మోహనుడే!

నుదుటి మీద జుత్తును మెల్లగా స్పృశించి అతని వయిపున ఉన్న పుస్తకాన్ని మూస్తూ పేరు చూసింది. మిళిందుడు మీద ఇంగ్లీషు పుస్తకం. పుస్తకాన్ని షెల్ఫ్‌లో ఉంచి టేబిల్ మీద అతను రాస్తున్న కాగితాలను సర్ది బయటకు నడిచింది.

హాల్లో సుమన్ సోఫాలో పడుకుని టీవీ చూస్తున్నాడు.

రంగోలీ - కార్యక్రమం. ఆదివారం అంత పొద్దుటే లేచి సుమన్ చూడడం వసుధకి కాస్తంత వింతగా అనిపించింది. సుమన్ తల్లిని చూడలేదు. అతను టీవీ కూడా చూడటం లేదు. చేతిలో అద్దం పెట్టుకుని తనని తనే చూసుకుంటున్నాడు. ఎంత చూసుకున్నా మధ్య మధ్యలో మొహం మాయమయిపోతోంది.

నున్నగా కాస్తంత సుకుమారంగా ఉన్న బుగ్గలు. వాటి మీద విశాలమైన కళ్ళు. తీర్చి దిద్దినట్టున్న మొహం. నీ కళ్ళు భలే మెరుస్తాయి సుమన్ - అంటోంది సౌమ్య.

సౌమ్య బాబ్డ్ జుత్తును చూస్తూ చూస్తూ - కత్తిరించుకున్న జుత్తు వాళ్ళ మీద - కంపరం పోగొట్టుకున్నాడు సుమన్.

"ఏంటి నాన్నా - ఆదివారం పొద్దుటే లేచి అద్దం పట్టుకురూర్చున్నావూ?' అంటూ చూసి చూసి పలకరించింది వసుధ.

టీవీ కట్టేసి "రా అమ్మా" - అంటూ లేచి కూర్చున్నాడు. తల్లిని లాగి సోఫాలో కూర్చోబెట్టి పడుకుని ఆమె వడిలో తల పెట్టుకున్నాడు. కళ్ళు మూసుకుని వున్న కొడుకు తల మీద రాస్తూ - "ఏంటిరా సుమన్?" అంది.

"ప్రేమంటే ఏంటమ్మా?" అని అడిగాడు.

ఆరేళ్ళుగా సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చూస్తూ - అంతకు ముందు నాలుగు సంవత్సరాలు ఇంజనీరింగ్ డిగ్రీ చేసిన కొడుకు ప్రశ్న వసుధలో రకరకాల ఆలోచనలు కలిగించింది.

"సడన్‌గా - ఏంట్రా యీ అనుమానం?" అంది.

"బావోలేదు."

"ఏంటి?"

"నా ప్రశ్నా - నీ జవాబూ" నవ్వాడు.

"ఎవర్రా - ఆ అమ్మాయి?" - వసుధ కూడా నవ్వి అడిగింది.

"సౌమ్య-" అన్నాడు.

"ఊఁ!"

"నా కొలీగ్!"

"సీనియరా - జూనియరా?" అడిగింది.

అయోమయంగా చూసి - "సీనియర్ ఎలా అవుతుందమ్మా?" అన్నాడు.

'ఏం ఎందుకు కాకూడదూ' అన్నట్టు చూసి నవ్వింది.

"ఎప్పుడు పరిచయం చేస్తావు?" అంది.

"సౌమ్యతో మాట్లాడాలి-"

"తొందరగా మాట్లాడు-" అంటూ ఆగి - "నా సంగతీ - డాడీ సంగతీ తెలుసా?"- మారిన గొంతుతో ప్రశ్నించింది.

"ఇంకా... చెప్పలేదు-"

"కనీసం - నువ్వు ప్రేమించాననయినా చెప్పావా?"

"తెలియదు -" ఆలోచనగా అన్నాడు.

ఆ జవాబుకి నివ్వెర పోయింది వసుధ.

"పోనీ - ఆ అమ్మాయయినా చెప్పిందా?"

తల అటూ యిటూ ఊపుతూ - "తెలీదమ్మా!" అన్నాడు.

"ఏడాదయింది తను చేరి-" అంటూ మొదలెట్టాడు.

"రోజూ కలుస్తాం. గంటల తరబడి కబుర్లు. ఇదీ అదీ అని లేదు. రాజకీయాలు, సాహిత్యం, టెక్నాలజీ..... హిస్టరీ.... ప్రతి దానిమీదా తనకి ఓ అభిప్రాయం ఉంటుంది. అన్ని విషయాలూ తెలుసుకోటానికి - టైమెక్కడి నుంచి వస్తుందో -" సుమన్ చెపుతూనే ఉన్నాడు.

సౌమ్య మీద అతని అడ్మిరేషన్ తెలిసిపోతూనే ఉంది. నీ కళ్ళు చాలా అందంగా ఉంటాయి - అంటుందిట. ఆమె అందానికి అతనూ కాంప్లిమెంట్స్ యిస్తుంటాట్ట. అయితే కాంప్లిమెంట్స్‌ని సౌమ్య మరి కొందరికి కూడా యిచ్చిందట. ఎవరయినా ప్రశంసిస్తే 'థాంక్స్' అని చెపుతుందిట.

"–నువ్వు చెప్పు. నేను ప్రేమించానని చెప్పానా, లేదా?" – వసుధ ఆలోచనలకి అడ్డు తగిలాడు సుమన్.

ఒకప్పటి రోజులలో అయితే అతను చెప్పినట్టే – ఆమె ఒప్పుకున్నట్టే. బహుశా యిప్పుడు–?! ఈ బెంగుళూరు నగర సంస్కృతిలో–?!!

వసుధ ఓ నిశ్చయానికి వచ్చినట్టుగా అంది –

"కన్నా–! నువ్వు ముందో నిర్ణయం తీసుకో! నీకా అమ్మాయితో జీవితం బాగుంటుందనిపిస్తే – ఆ అమ్మాయితో చెప్పు. ఆ పిల్ల – ఒకవేళ తిరస్కరించినా – నువ్వు ఆ అభిప్రాయాన్ని గౌరవించాలి–"

"చఛ! నాకు ఎగో లేదమ్మా! – కానీ.... ఆ అమ్మాయి కాదనేస్తే....నేను హర్టవను గానీ.... ఎలా చెప్పాలో తెలీటం లేదు. అసలు – అసలు – ఆ అమ్మాయి నన్ను ఒప్పుకుంటుందంటావా?....అఫ్ కోర్స్! కొన్నాళ్ళు బాధగా ఉంటుంది.... ఏమో! నాకు చెప్పాలో లేదో తెలీటం లేదు...."

కొడుకు మాట్లాడుతున్న దానికీ, మనసులో జరుగుతున్నదానికీ మధ్య అంతరం వసుధకి తెలుస్తూనే ఉంది.

"నీకేం తక్కువనిరా – అలా అనుకుంటున్నావు. ఓ పని చెయ్యి. సౌమ్యని తీసుకురా! నేను మాట్లాడతాను–" అంది వసుధ.

❁ ❁ ❁

అంతా విని –

"నువ్వు పొరపాటు చేసావు వసూ!" అన్నాడు మోహనరావు.

"ఏంటదీ–?!"

"ఎవరికి వారు తేల్చుకోవలసిన విషయాలుంటాయి. వాటిలో తల్లిదండ్రులైనా తల దూర్చకూడదు – బహుశా–" అంటూ ఆగాడు.

అతను మాట ముగించదని అర్థమయ్యాక –

"చెప్పు మోహన్!" అంది.

"ఫీలవుతావేమోనని...."

"నిన్నొదిలేసి వెళ్లే వయసుకాదులే గురువా!"

"కొడుక్కి నచ్చిన బొమ్మను కొనిపెట్టే తల్లిలా కనిపిస్తున్నావు."

"తప్పా?"

"తప్పే!"

వసుధ ఆలోచనలో పడింది.

అతను నడుపుతున్న 'దళితధ్వని' కొత్త సంచిక కోసం రాస్తున్న సంపాదకీయానికి – 'దళితతత్వమంటే ఏమిటి?' అన్న శీర్షిక పెడదాము అన్న ఆలోచనలో పడ్డాడు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



# దేవుడితో ఒక వారం




మార్చి నెల. మొదటి సోమవారం.

సరిగ్గా రాత్రి 9.38 గంటలకు అన్ని దేశాల రేడియోల్లో ఒక గంభీరమైన గొంతు విన్పించింది. సరిగ్గా అదే నెల, ఆ వారమే, ఆ సమయమే ఎందుకు ఎన్నుకోబడిందో ఎవరికీ తెలియదు. ఏది ఏమైనా ఆ గొంతు విన్న జనానికి మతిపోయింది. ఒకరకమైన అపనమ్మకం ఏర్పడింది. తమ చెవుల మీద తమకు నమ్మకం పోయింది.

"నేను దేవుణ్ణి మాట్లాడుతున్నాను. మీ ఆనందానికి ఆటంకం కలిగించినందుకు చింతిస్తున్నాను. న్యాయంగా సృష్టి గమనం యథావిధిగా సాగిపోవాల్సిందే. కాని సూర్య కుటుంబంలోని తృతీయ వాసులైన మీరు, స్వనాశనానికి సిద్ధమైనారు. అందుకనే నేను మధ్యలో కలుగజేసుకోవాల్సి వచ్చింది. ఈ వారమంతా నేను మీతో గడపాలని నిర్ణయించుకున్నాను"

యూఫెల్ మాన్ నిశ్చేష్టుడై, రేడియో వైపు చూస్తూ నిల్చుండిపోయాడు. కలయో, వైష్ణవ మాయో అర్థం కాలేదు. కొడుకేమైనా రేడియోలో మైక్రోఫోన్ లాంటిదేమైనా పెట్టా డేమోననిపించింది. వాడి గదిలోకి పోయి చూశాడు. ఏవో లెక్కలు చేసుకుంటు న్నాడు.

"రేడియోలో ఏం పెట్టావ్?" అడిగాడు.

"నేనేమీ పెట్టలేదు. ఏమైంది? చెడి పోయిందా?" అమాయకంగా ఎదురు ప్రశ్న వేశాడు.

యూఫెల్ మాన్‌తో ఆశ్చర్యం ఎక్కువ యింది. ఆతృతగా పక్కింటి హ్యాకిల్ దగ్గరకు పరుగెత్తాడు. "నీవు రేడియోలో వచ్చిన వార్త విన్నావా?" అడిగాడు.

"నేను క్విజ్ ప్రోగ్రాం వింటూ కూర్చు న్నాను" అన్నాడు హ్యాక్రిల్.

"అయితే నీవు ఆ కంఠం విని ఉండ వులే" అని గొణుక్కున్నాడు.

వెనుదిరిగి వస్తుంటే, "అయితే నీవు కూడా ఆ మాటలు విన్నావన్న మాట" అన్నాడు హ్యాక్రిల్.

ఈసారి యూఫెల్ మాన్ ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది.

"చాలా వింతగా లేదూ!" అన్నాడు, ఇంకేమనాలో తోచక.

నిజానికి డోక్స్‌టౌన్‌కు మాత్రమే. ఈ వింత పరిమితం కాలేదు. ఉదయానికల్లా అన్ని ఖండాల దినపత్రికలు ఈ విషయాన్ని పతాక శీర్షికలో ప్రచురించాయి. ఏ భాష మాట్లాడే వాళ్ళకు ఆ భాషలోనే అశరీరవాణి వినిపించింది.

"మళ్ళా వినగలుగుతామా?"– ఒకరి నొకరు తమలో తామే ప్రశ్నించుకున్నారు.

ఎవరికి మాత్రం ఏం తెలుసు? మంగళ వారం కూడా ఇదే తంతు.

సూర్యాస్తమమై ఎనిమిది గంటలయే సరికి అన్ని పవర్ స్టేషన్స్‌లో అమ్మీటర్స్‌లో, లోడ్ ఎక్కువ నమోదయింది. ఆతృతతో ఎదురు చూస్తున్న శ్రోతలను నిరుత్సాహ పరచకుండా సరిగ్గా 9.38 గంటలకు గంభీరమైన, శాంతి, కరుణారసపూరితమైన కంఠస్వరం వినిపించింది.

"మీరు భయపడాల్సిన అవసరం లేదు. నేను దేవుణ్ణని మీకు నమ్మకం కలిగించాలనే ఉద్దేశంతోనే ఇలా చేయాల్సి వచ్చింది. నేను ఈ వారమంతా మీతో గడపాలని నిర్ణయిం చుకున్నాను."

ఈసారి ప్రపంచం నలుమూలలలోని రేడియో ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు, అశరీర వాణి మాట్లాడుతున్న సమయంలో రేడియో సిగ్నల్స్ ద్వారా  ఆ స్వరం ఎక్కడి నుండి వచ్చిందో తెలుసుకోవటానికి శతవిధాలా ప్రయత్నించి విఫలులైనారు. కొంతమంది అంతకుముందు రష్యాను అనుమానిం చారు. ఈసారి ఆ అనుమానంలో అర్థం లేదని తెలిసింది. రష్యా హస్తం గానీ, చైనా హస్తం గానీ లేదని నిర్ధారించారు. కానీ సహజంగా అపనమ్మకమే పునాదిగా కలిగిన మానవులలో కొందరు ఈ అతీత శక్తిని విశ్వసించటానికి నిరాకరించారు.

యథావిధిగా బుధవారం ఏ పేపరు చూసినా ఇదే చర్చనీయాంశమైంది. ఎవరికి తోచిన అభిప్రాయాలు వారి వారి మేధో పరిధుల మేరకు వెలిబుచ్చారు. సైంటిస్టులు చాలామంది (కొంతమంది ముఖం తప్పిం చారు) దాదాపు ఒకే అభిప్రాయం వెలిబు చ్చారు. "ఇది మాత్రం మానవ కంఠ స్వరమే" అని. "దేవుడే అయితే రేడియోను

ఆంగ్లం: జెర్జి సమ్మర్ అల్ఫీ

స్వేచ్ఛానుసరణ: సి.హెచ్. శ్రీనివాసమూర్తి



అడ్డం పెట్టుకోవాల్సిన అవసరమేముంది?" అన్నాడొక లాజిక్ ప్రొఫెసర్. మతాధికారులు, ప్రవక్తలు పెదవి విప్పటానికి సాహసించలేకపోయారు. ఏదైనా మాట్లాడినా, ఆకుకు అందకుండా, పోకకు పొందకుడా జాగ్రత్త పడ్డారు.

"ఒకవేళ ఆ గొంతు సర్వరక్షకుడు, దయామయుడైన పరమేశ్వరుడిది కాకపోయినా, ఒక విషయాన్ని మాత్రం మనం మరిచిపోకూడదు. దేవుడు ఎక్కడో లేదు. ఇక్కడే మన మధ్యనే ఉన్నాడు" అన్నాడొక ఆంగ్ల చర్చి అధికారి.

బుధవారం నాడు ప్రార్థనా మందిరాలన్నీ కిటకిటలాడిపోయాయి. ఆబాలగోపాలం, అపూర్వ భక్తి ప్రపత్తులతో హాజరైనారు. అశేష జనసందోహాలకు వినిపించే విధంగా మైకులు ముమ్మరంగా అమర్చారు. భజనలు, ప్రార్థనా కార్యక్రమాలతో పవిత్ర స్థలాలు మార్మోగిపోయాయి. సరిగ్గా 9.38 గంటలకు ప్రజలు శ్వాస తీసుకోవటం మరిచిపోయారు. చెవులు రిక్కించి నిరీక్షిస్తున్న వేళ, ముచ్చటగా మూడే మాటలు వినిపించాయి.

"నేను దేవుణ్ణే మాట్లాడుతున్నాను"

ఈసారి ఏం చెప్తాడో విందామని ఆదుర్దాతో, ఆతృతతో ఎదురు చూసిన ప్రజలకు నిరుత్సాహమే ఎదురైంది. ఇదివరకటిలాగే ప్రతి రేడియోలోనూ, ప్రతి భాషలోనూ వినిపించింది. మైక్రోఫోన్లు ఉండని నావికుల రేడియోల్లోనూ వినిపించింది. అవి కేవలం సిగ్నల్స్‌కే పరిమితమైన రేడియోలు. నేరుగా కాకుండా రేడియో ద్వారా భగవంతుడు ఎందుకు మాట్లాడుతున్నాడో అందరికీ అర్థమైపోయింది. "శూన్యాకాశంలో నుండి మాట్లాడితే ప్రజలు బిత్తరపోయి, భయభ్రాంతులకులోనై పిచ్చివాళ్ళయే ప్రమాదముందని సర్వాంతర్యామికి తెలుసు. ఎంతైనా ఆయన దయామయుడు గదా!" అనుకున్నారు. మరి కొంతమంది మూడు ముక్కలే మాట్లాడడంలోని మర్మాన్ని పసిగట్టారు.

గురువారం నాడు దేవుణ్ణి విశ్వసించని వారి కోసమా అన్నట్లు ప్రపంచం నలుమూలలా అనేకమైన వింతలు, విడ్డూరాలు జరిగాయి. విస్కాన్సిన్ నగరంలో, ఒక పళ్ళ అంగడిలోని కమలాఫలాలన్నీ గోడ మీదికి ఎగబాకి, "ప్రజలందరూ నా బిడ్డలే – కావున అందరూ అన్నలూ తమ్ములే" అనే మాటల రూపంలో వొదిగిపోయాయి. కోపెన్ హేగన్ నగరంలోని జూలో సింహమొకటి తన సెల్ నుండి, వేసిన తాళం వేసినట్లుండగానే, బయటబడి పచ్చిక బయళ్ళలో ఆడుకుంటున్న లేళ్ళతో కలిసి, లేత చిగుళ్ళు తినటం మొదలు పెట్టింది. కాలిఫోర్నియాలో నరాల బలహీనత వల్ల

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# తల్లి ఒడి

**తాడి ప్రసాద్**

నాకు ఏడు పదులు నిండాయి.

యాభయి సంవత్సరాల క్రితం రాజధానీ నగరం వచ్చి స్థిరపడ్డాను.

నేను పుట్టి, పెరిగి, చదువుకున్న ఊరు చూడాలనిపించింది.

ఆ ఊరు – మా ఊరు ఆంధ్రదేశంలో సజీవనది ప్రవహించే సస్యశ్యామల ప్రాంతంలో వుంది.

ఆ నది ఎండాకాలంలోనూ ఎండిపోదు. ఇక వానాకాలంలో బుసలు కొట్టి పొంగుతూ వుంటుంది. అక్కడి పంటలే పంటలు. మా ప్రాంతంలో తాగునీటికి, సాగునీటికి కొరతే లేదు.

ఆ ప్రాంతంలోనే కళలు పుట్టాయి. కవులు మహాకావ్యాలు రచించారు. చిత్రకారులు ప్రకృతితో పోటీ పడ్డారు. గాయకులు తమ కంఠాల నుంచి అమృతం చిందించారు.

అదే నా ఊరు. ఆ నాటి ఆ వైభవం మరెంత వికసించిందో, నాగరికత మరెంత పెరిగిందో, నిర్మల నదీజలాలు ఆనందాన్ని ఎలా పండిస్తున్నాయో, పంట పొలాలు ప్రజలకు ఎలా సుభిక్షం పెడుతున్నాయో చూసి సంతృప్తి చెందుదామనిపించింది.

మా ఊరు వెళ్ళాను.

నాకు ఏడు పదులు నిండాయి.

నా ఊరు విడిచి యాభయి ఏళ్ళయింది.

ఈ యాభయి ఏళ్ళలోనూ చోటు చేసుకున్న మార్పులు చూసి పరవశించాలని మా ఊరిలో అడుగు పెట్టాను.




నది మూగగా కాదు, సంగీతం వినిపిస్తూ, సంభాషిస్తూ ప్రవహిస్తోంది. అది అర్థం చేసుకోడానికీ, ఆనందించడానికీ ఆ పరీవాహక ప్రాంతంలో పుట్టి వుండాలి.

నేను అందుకే అదృష్టవంతుడిని.

పంట పొలాలు గాలితో ఆడుకుంటున్నాయి. ఊపిరి పీల్చుకుంటున్నాయి. సేద తీర్చుకుంటున్నాయి.

పాడి పశువులు కనిపిస్తున్నాయి. ఆరోగ్యంగా వున్నాయి. అటూ, ఇటూ తిరుగుతున్నాయి.

అయితే, ఆ నాడు నా బాల్యంలోనూ, యవ్వనపు తొలిదశలోనూ అక్కడ వున్న జనసాంద్రత నాకు కనిపించలేదు.

ఆశ్చర్యపోయాను. ప్రపంచ వ్యాప్తంగా జనాభా పెరుగుతున్నా మా ఊళ్ళో ఆ ఛాయలు కనిపించలేదు. యుద్ధ ప్రాతిపదిక మీద జనాభా నియంత్రణ అమలు పరిచారేమోననిపించింది.

తెలిసిన వారెవరయినా కనిపిస్తారేమోనని వెతకడం మొదలు పెట్టాను. కొందరు నా వయసువారు, నాకన్నా పెద్దవారు కనిపించారు.

అందులో ఒకరు నన్ను గుర్తుపట్టారు. నా దగ్గరకు వచ్చి, "ప్రసాద్ బాబులాగా వున్నారు" అని సందేహిస్తూ అడిగారు.

"అవును" అన్నాను.

"జుట్టు నెరిసింది. ముఖంలో ముడతలు వచ్చాయి. అయినా యాభయి ఏళ్ళనాటి ఆ పోలిక ఇంకా చెరిగిపోలేదు" అన్నారు.

"మీరు నరసయ్య కదూ" అన్నాను.

ఆయన చిరునవ్వు నవ్వుతూ నా చేతులు తన చేతుల్లోకి తీసుకున్నారు.

నా యోగ క్షేమాలు అడిగారు. తన యోగక్షేమాలు చెప్పారు.

యాభయి సంవత్సరాలు వెనక్కు వెళ్ళి జ్ఞాపకాలు వెలికి తీశాము.

నరసయ్య రెండు కొబ్బరి బొండాలు తెప్పించాడు. త్రాగాము. చెట్ల నీడలో

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*